పుస్తక పరిచయం

"శివ పురాణము"

(ఆంధ్రానువాదం)

[శ్రీ ముదిగొండ నాగవీరేశ్వరకవి ప్రాపితానము: ముదిగొండ నాగవీరయ్యశాస్త్రి నెం 48 మాదేడుపల్లి-శిరింద్రాబాదు వెల: శ్రీ పాయలు]

మహా భాగవతం అనువదించిన పోతనామాత్యులవలెనే శివపురాణం తెనుగుచేసి శ్రీ నాగవీరేశ్వరులు చరితార్థులయారు. పూర్వజన్మ సుకృత పరిపాకం యీ జన్మలో చరితార్థత కలిగించింది

శివ పురాణం భాగవతాది మహా పురాణ సముదాయంలో ఒకటి ఈ పురాణంలోని కడలే కాళిదాసాది మహా కవులకు కావ్యాలు వ్రాయడానికి పునాదు లయాయంటే అతిశయోక్తికాదు చూడండి

శివపురాణం పార్వతీఖండం ప్రథమాధ్యాయంలో

'అస్త్యుత్తరస్యాం దిశి దేవతాత్మా
హిమాలయో నామ నగాధి రాజః
పూర్వాపరౌ తోయనిధీ నుపేత్య
స్థితః పృథివ్యా ఇవ మానదండః'

ఈ విధంగానే

శివపురాణం పార్వతీఖండం సప్తమాధ్యాయంలో

"అరిష్టశయ్యాం పరితః విసారిణా
సుజన్మనా స్తస్య నిజేన తేజసా
నిశేదిపా నిహతా ఇవ ప్రభా
అనన్తరం మునే" అనే శ్లోకం

కాళిదాస రఘువంశ మహాకావ్యం మూడో సర్గలో

"అరిష్టశయ్యాం పరితో విసారిణా
సుజన్మనస్తస్య నిజేన తేజసా
నిశేదిపా స్సహసా హతత్విషో
బభూవు రాలేఖ్య సమర్పితా ఇవ"—

అని మరింత మెరుగెక్కి ఆవిర్భవించింది.

ఇది యింతవరకూ ఎవరి చేతా తెనుగులోకి చంపూ ప్రబంధంగా అనూదితం కాలేదు పోతనామాత్యుల వారి చేతిలో వే మహాభాగవతం రూపొందినట్టు శివపురాణం నాగవీరేశ్వరుల వారివల్ల తెనుగుప్రబంధరత్నమై ఆంధ్రవాఙ్మయ మకుటానికి గరుడపచ్చ అయింది.

శివపారమ్యాన్ని సమగ్రంగా తెలిపే మహాపురాణం శివపురాణం గాథ పౌరాణికమే అయినా ప్రతిభాశాలియైన కవిచంద్రుని సహజ కవితా పాండిత్య ప్రభాభాసమానమై ప్రాచీనములైన ఆంధ్ర కావ్యఖండాదులకు దీటుగా రూపొందింది. ముదిగొండ వారి కవిత యీ రచనలో పోతన్నగారినీ, శ్రీ నాథుణ్ణి సమపాలుగా అనుసరించింది.

బ్రాహ్మశ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు తమఅభిప్రాయంలో వెల్లడించినట్టు

'పెద్ద గ్రంథాలు వ్రాయడానికి గాని, చదవడానికిగాని యివి కాని రోజులు' ఏభాగవతమో, రామాయణమో పుచ్చుకొని చదవమంటే పాతపురాణం పోనిద్దూ అని పెదవి విరిస్తారు అంతటి ఓపిక లేదంటారు.

నిజం శాస్త్రిగారి అభిప్రాయం ముమ్మాటికీ సత్యం గొప్పతనం తెలుగు వాఙ్మయానికి సమకూర్చిన గొప్ప కవులతరం అయిపోయింది అలాటి కానిరోజుల్లో యీలాటి మహాపురాణం అవతరించడం ఒక విధంగా జాతికి శుభోదర్కమా అని సంతోషించవలసిఉంది ఇక అంద్రానువాదం మహిమ చెప్పడం కొంత బాధ్యత నామీదా ఉంది యీ మహాగ్రంథం చదివాక దీనిపై ఏమి వ్రాయాలా?అనే సందేహం కలిగింది ఏంచేతంటే ఇది సర్వ లక్షణ లక్షితమైన పురాణ ప్రబంధం..... ..... 'పురాణ ప్రబంధం' అని అంటున్నానంటే కొంతమంది నవ్వుకుంటారనుకుంటాను

'పురాణం - ప్రబంధం' - యీ రెండింటికీ ఉండే భేదం యీ సమీక్షకుడికి తెలియదా' అని రెండు మూడు ఘట్టాల్లో రెండు మూడు పద్యాలు ఎత్తి వ్రాసి చూపుతున్నాను అవధరించండి.

ముగ్ధుబిడ్డను పార్వతిని చూస్తూ

హిమవంతుడు మురిసి పడుతున్నాడు

కలిమిగల మామకుల్ల ననకారు నెడన్
బిగిరించి పూచి తావుల విలసిల్లుదున్నను తవుల్కొను
చూతసుమంబునందు తేటులు, కులశైలవల్లభు డటుల్
కొడుకుల్ కడునెక్కుడున్న నిచ్చలు నుతనే కనుంగొనుచు సంతస
మొంది చెలంగు నెంతయున్

(పార్వతీ ఖండం 1 అ 159)

మన్మథుడు ఇంద్రునితో మాటాడుతూ తన ప్రభావం ఇలా చెప్పుకుంటాడు

"క్షణమాత్రంబున మహిళ
క్షణ శృంఖలఁ గట్టివేసి గాసి
యొనర్తున్
రణరంగ రివువిదారణ
చణమగు కులిశం బదేల స్వల్పం
బునకై"

(పార్వతీఖండం 2 అ 88)

ముక్కంటికంటి మంటలలో మన్మథుడు దగ్ధమయాక, రతి విలపిస్తూన్న ఘట్టంలో—

అకట! మహేశ! నీకుఁ దగునాలును
గూర్పఁగ
నామనోవిభుం
డకుటిలబుద్ధితో నుమచయంబును
గుప్పినయంత నీవిటుల్
వికటకృశానునేత్ర పరివృద్ధ
కరాళతరార్చిఁగాల్పఁదా
వకహృదయంబునం దుచిత
భంగిని గన్పడెఁగా! పశు
ప్రభూ!

(పార్వతీఖండం 2 అ 144 ప.)

మిమ్ము నాలుమగల మెలకువతో
కూర్చ
వేడ్కసేయ నాదువిభుఁడు; నీవు
మమ్ము నాలుమగల మఱి వేఱు
చేసితే దయను బాసి కఠినతరచరిత్ర!

(అదేఖండం. అధ్యాసం పః 145)

ఇది సంస్కృతంలోంది అనువదించిన గ్రంథంలా కనిపించదు సార్థకములైన సంబోధనలు. సరళమైన పదబంధం. ధారాళమైన శైలి పెనవేసుకొన్న స్వతంత్ర రచన అని అనడానికి కావ్యరసాస్వాదనలో నిండిన మనస్సుకలవారు ఎవరున్నా సందేహించరు అందుకే మొదటే అన్నాను నాగవీరేశ్వరకవిగారు పోతనామాత్యులవలె చరితార్థులయారని

ఈ మహాగ్రంథాన్ని చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి శతావధానులు గారు ప్రత్యక్షరశోధనగా చదివి పరిష్కరించారట గురుపాదుల అనుగ్రహ భాగ్యాన్ని సంపూర్ణంగా పొందిన ఉత్తమశిష్యులు కనక నాగవీరేశ్వర కవిగారు భావపటాన్ని ఉత్తమ సిద్ధాంతరీత్యా పొందగలిగారు

యీ పురాణ ప్రబంధంలో చివరిదైన విద్యేశ్వరఖండం శైవమతానుయాయులకే కాక సమచిత్తులైన వారికి అందగికీ అవశ్యం పఠనీయం

మధ్యమధ్యవచ్చే ఉపాఖ్యానాల లోకూడా కవిగారు కవితకీకాక వస్తువుకికూడా తగిన బలం యిచ్చి ఉదాత్తంగా సంతరించడం సామాన్య కవికి అసాధ్యం అనిపించింది

ఈ మహాగ్రంథం గొప్పతనం ప్రత్యేకంగా చెప్పవలసిన రెండు విషయాలు ప్రాణ్యక్షదైవతములైన తలిదండ్రులకు అంకితం ఇవ్వడం శ్రీవిభుడు అనే ఆరంభ పద్యంనుండి చివరి వరకూ సమానంగా మానసీయంగా గ్రంథం అనువదించడం.

* * *

"జాతక కథలు"

[శ్రీ శివశంకరస్వామి ప్రాప్తిస్థానం: సాహితీ సమితి రేవల్లె వెల. పదిరూపాయలు]

జాతక కథలు ప్రథమభాగం ఇది స్వామి శివశంకర శాస్త్రిగారు పాళి భాషనుంచి అనువదించారు నూట ఏబై కథ లున్నాయి దీనిలో బుద్ధ భగవానుడి ముఖ పద్మంనుంచి వెలువడిన మకరంద బిందువులు రస స్ఫారకములు. రసిక శిరోమణులు కనక శాస్త్రిగారి అనువాదం పాఠకులకు ఆమోదజనకంగా ఉంది

స్వామి శివశంకర శాస్త్రిగారు సాహితీ సమితి సభాపతి వారి అధిపత్యం నిరాఘాటంగా వెళ్ళిన కాలం చరిత్రలో ఎంతో ఉంది వారి అభిమాన విద్య అనువాదం అనువాదం ఒక కళ కాదని అనేవారు ఉన్నారు కొందరు కాని అనువాదం రూపంగా వచ్చినవే మరి నన్నయాదుల గ్రంథాలన్నిన్నీ వాటిలో కళకి సానం లేదని అనగల విమర్శకుడు ఉన్నాడా?

'పుణ్యై ర్యశో లభ్యతే'-శాస్త్రిగారు స్వతంత్రించి వ్రాసిన గ్రంథాలు సరసంగా ఉన్నవి లేకపోలేదు కాని యీ కథా కథనంలో శివశంకరుల రచన రసతాండవం చేసిందని చెప్పవలసి ఉంది

బుద్ధ జాతక కథలు చాలా భాషల్లోకి అనూదితాలయా యని వినికిడి. నిన్నమొన్ననే తమిళంలో వెలువడిన గ్రంథంచూశాను. కాని తెనుగు తనం సన్నిహితంగా సరసంగా ఉండే అనువాదం శాస్త్రిగారిది.

మాటాడడంలో యింపుగా సొంపుగా నేర్పుగా మాటాడే మహానుభావుడు ధర్మపీఠంమీద కూర్చుని ధర్మబోధ చేస్తున్నట్టుంటాయి యీ కథలన్నీ

వ్యావహారిక భాషను కాస్త సంస్కరించి గ్రాంథిక రూపం సంతరించి సాగించిన రచన కనక తెలుగు స్వాతంత్ర్యాన్ని యీ కథా సంపుటి ప్రకటించుకో గలిగింది

ప్రతికథకీ అక్కడక్కడ ఒక పద్యం ఉంది అదికూడాచిక్కునొక్కులతో చుట్టుకునిపోకుండా వక్తవ్యాంశాన్ని సాఫీగా చెపూ ఉంటుంది

'అనుచిత మార్గాన నర్థంబునెవడు
వాంఛించు చెడిపోవు వాడు
నిక్కంబు'

తారాబల చంద్రబలాలు బుద్ధుని మహోపదేశంలో ఊకలాగా ఎగిరిపోయాయి ఇలాటివి పిచ్చినమ్మకాలని ఆ శాస్త్ర ఉద్దేశం.

"తారాబలము చూచి తరలు
మూర్ఖునకు
ఫలసిద్ధి కలుగదే పనియందుగాని
శ్రీ రమ్య ఫల సిద్ధి తారయోగాదె!
ఫలసిద్ధితార లేవగిది పొందించు
అని 48 వ సంఖ్యగల నక్షత్ర

జాతక కథలో ఉంది..... ఇలాటి వింత విషయాలు కూడా తెలుసుకుంటాము యీ కథలు చదివాక;

బుద్ధుడు ఎప్పటివాడు? అనేది ఒక సందిగ్ధ విషయం వ్యాసులవారి మహా భాగవతంలో బుద్ధ ప్రస్తావన వస్తుంది జైన పాషండాదుల వంటి వారుకూడా ప్రస్తావితులయారు కాని బుద్ధ ప్రస్తావన జ్యోతి శాస్త్ర ప్రకటికి విరుద్ధ మార్గంగా అందులో లేదు మరి యీ బుద్ధుడు ఇంకొకడేమో?

ఈ గ్రంథంలో శాస్త్రిగారి 'ప్రస్తావన' తెలుగువారు తెలుసుకోవలసే చాలా మంచి విషయాలను తెలుపుతూంది రేడు పొట్టి కథలు వ్రాస్తూండే కథారచయితలు యీ కథలు తప్పక చదవ వలసి ఉంటుంది కథ చెప్పే తీరు తియ్యాలు వీటి వల్ల అలవరచుకోవచ్చు.

ఇక

ప్రగంథం ఎంత ఉదాత్తమయినదే అయినా వేలమాత్రం అందరికీ అందుబాటులో లేదని చెప్పవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను ఇప్పటి వెలలో సగానికి వెల నిర్ణయిస్తే సరసంగా ఉంటుంది.

శ్రీ యోపెంజాల పద్మనాభస్వామి

బొంబాయిలో అంతర్జాతీయ ఆర్థికవేత్తల సదస్సు

బొంబాయి, జనవరి 20

"అరికాభివృద్ధికిగల వివిధ మార్గాలు" అనే విషయమై అంతర్జాతీయ ఆర్థికవేత్తల సదస్సు రేపిక్కడ ప్రారంభమవుతుంది.

రాజకీయార్థిక సమస్యల గోఖలే సంస్థ, సాంస్కృతిక స్వేచ్ఛా వ్యవస్థ కలసి ఏర్పాటుచేసిన ఈ సదస్సును ముఖ్య మంత్రి శ్రీ చవాన్ ప్రారంభిస్తారు. శ్రీ డి ఆర్. గాడ్గిల్ అధ్యక్షత వహిస్తారు.

కథ

తపస్వి

శ్రీ యన్. వి. ప్రభాకరరావు

"రాజూ! కారు బయట పెట్టు" అన్నారు శంకరంగారు గోడవార నిలబడిన రాజుతో

రాజు ఆలోచనలనుంచి తేరుకొని యీ ప్రపంచంలోపడి. మెట్టుదిగి పెడ్వైపు నడిచాడు రాజు.

ఉత్తరం మడిచి డ్రాయర్ సారుగులోపెట్టి కళ్ళజోడుతీసి జేబులో పెట్టుకొని బయటకువచ్చి నిలబడ్డారు శంకరంగారు ఉదయపు టెండలో మెరిసింది జరీఅంచుసిల్కుకండువా ఆయనకు అరవైఏళ్ళు పైబడ్డాయి అంతవయస్సులోను ఎప్పుడూ ఉత్సాహంతోవుండి నవయువకుడిలా వుంటారు ఇంజనీరుగా ఉద్యోగంనుంచి నిష్క్రమించి ఇప్పుడు విశ్రాంతిగా కాలం గడుపుతున్నారుశంకరంగారు

ఆరోజు మెయిలుబండిలో రవణ వస్తున్నానని శంకరంగారికి జాబువ్రాసింది శంకరంగారికి ఒక్కగానొక్క కూతురు రవణ రెండు సంవత్సరాలక్రితం కూతురిని చూసిన ఆయనకు ఈ వార్త ఎంతో సంతోషాన్ని కలిగించింది

భార్యావియోగంతో శేషజీతాన్ని నిశ్శబ్దంగా ఆధ్యాత్మిక చింతతో గడపాటానికి అలవాటు పడిన శంకరంగారికి యిప్పుడు కూతురు రాకతో సంతోషపు నందడితో చలనం కలుగగలదని ఆశించారు

తల్లిలేని లోటు తెలిచి"తల్లయినా, తండ్రైనా తానే అండగా నిలిచి ఉన్నత కుటుంబంలోని వరుణ్ణిచూసి పెళ్ళి జరిపించారు రెండు సంవత్సరాల దాంపత్యానురాగం చిహ్నంగా నిండుగర్భం దాల్చింది రవణ కూతురిని యింటికి తీసుకొనివచ్చి ఇంట గృహిణిలేకపోయినా ఆమెకు దగ్గరుండి సీమంతపు వేడుకలు జరిపించారు ఆయన.

నవమాసాలు నిండి నిండు గర్భంతో గర్వంగా నవ్వింది ఆమె. ఒక సుభముహూర్తాన ఆమె ప్రసవించింది. ఎర్రటిపాదాల పసిపాపను చూసి నిరసంగా నవ్వింది నన్న బడిన రవణ గదివియట అత్తగారు వచార్లుచేస్తున్న ఆమెభర్త మధుమూర్తి 'కిక్' మనే పసిపిల్ల ఏడ్పు వినిపించగానే ఆనందంతో ఎగిరిగంతులేశాడు. మనుమణ్ణిచూసి ఆనందంతో కన్నులలో నుంచి ఆనందాశ్రువులు రాల్చారు శంకరంగారు.

రాజు కారు తీసుకువచ్చి గుమ్మం ముందు నిలవగానే తలువుతీసికొని వెనకసీట్లో చతికిలబడ్డారు శంకరంగారు కారు తోటను దూసుకు పరుగెత్తి రోడ్డు మీద ప్రవేశించింది. రోడ్డుకు ఒకప్రక్క కాలువ, మరొక ప్రక్క చింత, గానుగచెట్టు నిలబడివున్నాయి. కారు కిటికీలో నుంచి భాస్కరుని వెచ్చటి కిరణాలు దూసుకు వచ్చి శంకరంగారి దుస్తులను తాకి పలుకరిస్తున్నాయి. ఉదయపు టెండ తళుకులను ప్రసరిస్తోంది నీటి మీదనుంచి ప్రతిఫలించి.

"ఈ రెండు సంవత్సరాల లోను మనుమడు బాగా ఎదిగి చిరునవ్వులు చిందిస్తు చిలక పలుకుగా ముద్దు మాటలు మాట్లాడు తూంటాడు" అనుకొని గంభీరంగా నిటూర్చారు శంకరంగారు రాజు మౌనంగా స్టీరింగు అటు యిటు త్రిప్పుతు మధ్య మధ్య హారన్ వాయిస్తుంకారుతోలుతున్నాడు. చెట్లు వెనక్కి పరుగెడుతున్నాయి. ఎదురుగా వస్తున్న రెండెడ్ల బండిలోని వనిత సూర్యాతపమునకు తాళజాలక చీర చెరగు తలమీద నుంచి కప్పుకొని బండి తోలుతున్న పాలేరు వాడితో నవ్వుతు కబుర్లు చెబుతోంది

ఉంగరాల జుట్టు మొఖం మీద పడుతూంటే, పులిగోరు నోట్లో పెట్టుకొంటూ "అమ్మా"—"తాత" అంటూ చిరునవ్వుల వెలుగులో పాలబుగ్గల కెంపులతో తన మనస్సును మురిపించగలడని ఆశించాడు శంకరంగారు చూడబోయే మనుమడిని గురించి తలచుకొని.

"కొత్తసంసారం....పిల్లవాడిని ఏడ్పులనుంచి సముదాయించుకొంటు....భర్త ఆఫీసు టైముకు కంగారు వంటచేస్తు కళ్ళు పొగకు నీరు కార్చుతుంటె....మసిచేతిని తుడుచుకొంటూ....ఒక చేత్తో చెదరిన ముంగురులు సవరించుకొంటూ రవణ ఆయన కళ్ళముందు నిల్చింది కొద్ది గంటలలో కూతుర్ని చూడబోతున్నాననే ఆనందంలో ఆయన హృదయం ఆరాట పడింది.

స్టేషన్ సమీపించగానే శంకరంగారు కారు ఆపుచేయించి ఫ్యూన్సీ షాపులో అటవస్తువులు - బిస్కత్తుల ప్యాకెట్లు కొనుక్కొని రాబోయే మనుమడికి స్వాగతం చెప్పటానికి స్టేషన్ లోపలికి అడుగుపెట్టారు చెదరి జారిన జుట్టును పైకెగదోసుకొంటూ కారువారి నిలబడ్డాడు రాజు హుక్కాభుజంమీది కుట్టుతో బీదరికాన్ని కప్పుకొంటూ ఆర్ద ఆకలితో బాలిచాలని జీవితాన్ని ఎడుగూబొదుగూ లేని జీవితాన్ని ముడిపెట్టి తాను సముదాయించుకొని చిట్టితల్లిని అత్తవారింటికి పంపుతున్న దృశ్యం తలుచుకొని కంట తడిపెట్టేది కమలమ్మ.

నవమాసాలు నిండాయి. ఒకనాటి ఉదయపు కాంతులలో శంకరంగారి యింట చంటిపిల్ల ఏడ్పు వినిపించింది. మంత్రసాని తలుపు తెరచుకొని బయటికివచ్చి 'అడపిల్ల' అంది. శంకరంగారితో అత్యంగా అటు ఇటు పచార్లుచేస్తున్న ఆయన ఆనందంగా ఊపిరి పీల్చుకొన్నారు

పదకొండవ రోజున ఘనంగా బారసాల జరిపించి యింట -ఇలవేల్పు అయిన వెంకటరమణుని నామకరణం చేశారు ఆ పాపాయికి పిల్లవుట్టిన కొద్దినెలలకు అనారోగ్యంతో కమలమ్మ మంచంపట్టింది. ఒకనాటి అరుణభానునితోపాటు పిలదాని ఏడ్పులువినిపించుకోకుండ అంతరించిపోయింది కమలమ్మ చితి

కమలమ్మ శంకరంగారి హృదయంలో ఆరని ఆధ్యాత్మిక చింతన జ్వాలలు రగిల్చి అగ్నిజ్వాలల్లో కరిగిపోయింది, ఎగురుతున్న సిగరెట్టు పొగలలో గతం కరిగిపోయింది!

మెయిలుబండి వచ్చి ప్లాటుఫారం మీద ఆగింది మధుమూర్తి ముందుగా తాను క్రిందకు దిగి సామాను అందుకొన్నాడు. శంకరంగారు హడావిడిగా అక్కడికి వెళ్ళి మనుమణ్ణి అందుకొన్నారు ఎండకు కమిలిన మొఖంతో క్రిందికి దిగిన కూతురు రవణని కుశలప్రశ్నలు వేశారు కూతురి రూపురేఖల్లో కమలమ్మ కదిలింది ఒకసారి ఆనందంగా కులికారు ఆయన.

కూలివాడు తెచ్చిన సామాను లోపలపెట్టి రాజు, అంతా కారు ఎక్కారో లేదో అని వెనక్కి చూసి ఆశ్చర్యంతో నిశ్చేష్టుడయ్యాడు ఆమె అతనికేసి చూసింది పాలిపోయిన మొఖంతో గతుకుల రోడ్డు మీద తూలుతూ సాగిపోయింది కారు.

శంకరంగారి కోరికమీద రాజు ఆరోజు వారియింటవద్దే ఆగిపోయాడు భోజనం చెయ్యటానికి శంకరంగారు....మధుమూర్తి....రవణ....రాజు ఒకేపంక్తిలో కూర్చొని భోజనం చేశారు రాజుకు ఆనందంలో అన్నం సహించలేదు. ఏదో తిన్నాననిపించుకొని లేచి చెయ్యికడుక్కొన్నాడు తండ్రి కూతుళ్ళు కబుర్లలో మునిగిపోయారు. మధుమూర్తి గంభీరంగా అలోచిస్తూ మంచంమీద ఒరిగాడు

రాజు మెల్లగా తోటలోని మామిడి చెట్టుక్రిందకు చేరాడు దినకరుడు మండిపడుతు నెత్తిన వాట్యమాడాడు మామిడిచెట్టు పూతపూసి గర్భవతియైన స్త్రీలా గలగల నవ్వింది దూరంగా కాకులు అరుపులువినిపిస్తున్నాయి. వెల్లకిలా పడుకొని పైకిచూశాడు రాజు. [illegible] మీద తల ఆడించింది. నిలా కాశంలో తెల్లటి వెండి మబ్బులు నిల్చి వున్నాయి అక్కడక్కడ.

"ఈరోజు ఎంత హాయి అయిన దినం...." అనుకొన్నాడు అతను. జీవితంలో యిక కలుసుకోవడం అసాధ్యమనుకొన్న వ్యక్తి కలియడంతో మధురానుభూతులు చెలరేగాయి అతనిలో. "ఎంతవరకీ జీవనయాత్ర? దీనికి అంతులేదా? ఆవేదనపడ్డాడు రాజు గతం తలుచుకుని....వేడి నిట్టూర్పులు బయల్పడ్డాయి.

"ఆమె తన క్లాసుమేటు.... కలిగిన కుటుంబంలో పుట్టకపోయినా తిండి బట్టకు లోటు లేదనుపించుకొనే కుటుంబంలో పుట్టాడు రాజు. ఆమె కనుపించగానే మనసిచ్చి మధనపడినైతికంగా పతనమయ్యాడు. ప్రేమ లేఖలు అందించకపోయినా, కళ్ళల్లోనే సందేశాలు పంపి ఆమె విముఖతను తెలుసుకొని బాధపడేవాడు అతను....హైస్కూలు చదువుతో విద్యార్థి దశ ముగించి పైకి చదివే స్తోమత లేక కారు డ్రైవరుగా జీవితంలో ప్రవేశించాడు. 'ఆమె ఎక్కడుందో? ఏమిచేస్తుందో'అనే ఆలోచన కదిలినప్పుడు ప్రేమించలేని వ్యక్తిని ప్రేమించమని బలవంతం చెయ్యటంలోని మూర్ఖత్వాన్ని నిందించుకొనేవాడు హృదయ కుహరాల్లో తన తప్పుకు నూన్యఫలితం కలిగినందుకు బాధ ప్రతిఫలించేది. ఆమెను చూసి అయిదు సంవత్సరాలయింది....ఇక ఆమెను చూడడం దుర్లభం అనుకొన్నాడు. "మళ్ళీ యీనాడు తన యజమాని ముద్దుల కూతురుగా తటస్థపడింది...." ఆలోచనలతో జాలిగా నవ్వుకొన్నాడు.

తోటలోనికి ఎవరోవస్తున్న అలికిడి అయింది. రాజు చప్పున లేచి కూర్చున్నాడు రవణ తోట పరిశీలిస్తూ మెల్లగా మామిడి చెట్టుదగ్గరకు వచ్చి రాజునుచూసి కంగారుగా వెనుదిరగబోయింది రాజు లేచి నుంచుని వినయంగా"తోట చూడటానికి వచ్చారా? తోట వాడిపోయింది తగిన మాలిలేని కారణంగా" అన్నాడు.

ఆమె నవ్వింది! పలుపరుపతళుక్కుమని మెరసింది!

'చిన్న అబ్బాయిగారుబాగా అల్లరి చేస్తున్నారా? ఇక అయ్యగారికి కావలసినంత నందడిలేండి!"

ఆమె మౌనంగా నవ్వింది బుగ్గలు సొట్టలుపడి ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేశాయి కొద్ది క్షణాల తరువాత "రాజూ!" అందామె ఆ పిలుపులో వెయ్యి కోయిలలు ఎలుగెత్తి పాడినట్లయింది. ఆమె నోటినుంచి వచ్చే ఆ పిలుపుకోసం తహతహలాడి తపస్సుచేసిన దినాలు అతనికి జ్ఞప్తికి వచ్చాయి. ఆవేదనతో పేరెక్కిది హృదయంమీద పన్నీరు జల్లినట్లుంన ఆ పిలుపు.

నేతిగుర్తు నేలమీద పరచి "కూర్చోండి" అన్నాడు రాజు. కొంచెం దూరంలో తాను చతికిలబడుతు.

ఆమె కూర్చొంది మౌనంగా.... కొన్ని నిమిషాలు రోడ్డుప్రక్క జుట్టు విరబోసుకొని నిల్చున్న చింతచెట్టు ఎదురుగా నిశ్శబ్దంగా పారే కాలువను చూస్తూ కూర్చుంది నిశ్శబ్దాన్ని భరించలేక రాజు "పటణం విశేషాలు ఏమైనా చెప్పండి" అన్నాడు.

"పటణం విశేషాల కేమివున్నాయి రాజూ! ఎప్పుడూరోడ్డు మీద పారే అంతులేని జనప్రవాహం - రోడ చేస్తూ పోయే కార్లు పోలీసులు వాటిని అదుపులో పెట్టడానికి పూదే ఈలలు గాలిలోతేలి గుంపుల కోలాహలంలో కలసి వినిపించి మనల్ని విచిస్తూగింటాయి యింతకంటే పట్టణం శేషిపాలు ఏమిఉంటాయి" కాస్సేపు నేలకేసిచూస్తూ కూర్చొంది మళ్ళీ నువ్వు చాలా మారిపోయావ్" అంది దృష్టి మళ్ళించకుండా.

'స్వభావాలుమారకపోయినా కాలాన్నిబట్టి మనుష్యులు మారిపోతూఉండాలి ఏమంటారు?" అన్నాడు. పంచిన తలత్తి అతనికేసిచూసి మళ్ళీ తలదించుకుంది నల్లని నొక్కుల జుట్టు ఆమె పచ్చని మెడమీదనుంచి జడరూపంగా క్రిందికి జారింది. ఆమె పచ్చని కంఠాన్ని నల్లపూసలత్రాడు....మంగళ సూత్రాలు బంగారు నెక్లెస్‌లు చుట్టుకున్నాయి.

ఆమెమెల్లగా పేపలంగా నవ్వింది. ఆనవ్వులో గంభీర్యంధోక్యమయింది

"అప్పుడ చాలా అల్లరి చేసేవాడివి. అం ఏమయి దిగాజూ!". ఆమె కుతూహలంగా ప్రశ్నించింది.

"ఎప్పుడూ ఒకలాగ వుంటామా? బ్రతుకుల పోటీలో ప్రవేశించాక చిన్నప్పుడున్న స్వేచ్ఛ, ఆనందం ఇక ఉండవనుకోండి ఎప్పుడూ లేమిని గెలవటానికిజరిగేపోరాటంలో ఆ ఆనందం ఎక్కడనుంచి వస్తుంది చెప్పండి" తల వంచుకొని చూపుడు వ్రేలుతో నేలమీద గీతలు గీశాడు.

ఆమెలేచినిలబడింది వెళ్ళిపోవడానికి మెల్లగా తలవంచుకొని అడుగులో అడుగు వేసికొంటూ వెళ్ళిపోయింది ఆమె వెళ్ళిన దిక్కుకేసి చూసి నిటూర్చాడు. ఆమె అతని దృష్టినుండి నిష్క్రమించగానే జేబుర్చుకొన్న అవగాహాన్ని తలుచుకొని కోరికల ఉద్రేకంలో పతమతమయ్యాడు.

రవణ వచ్చి వారంరోజులయింది. భార్యను మామగారి వద్ద దిగబెట్టి [illegible] వెళ్ళిపోయాడు మధుమూర్తి రెండు రోజుల క్రితం శంకరంగారు మనుమడు కోసం చిన్న తొట్టెను బండికొని [illegible] సాయంత్రం పూట బాబును [illegible] బండిలో కూర్చోపెట్టుకొని [illegible] తీసుకు వెళ్ళేవాడు రాజు. మెడలోకి పులగోరు, చేతికి బంగారు మురుగులు—వజ్రాలు పొదిగిన ఉంగరంతో—తల్లి పోలికలు పుణికి పుచ్చుకొని సొట్టలు పడే పాలబుగ్గలతో బాబు కిలకిల నవ్వేవాడు మేడమేదనుంచి తండ్రి కూతుళ్ళు బాబునుచూసి ఆనందించేవారు.

ఒక చల్లని సాయంత్రం బాబును షికారుకు తీసుకవెళ్ళాడు త్రోపుడు బండిలో కూర్చోపెట్టి—రాజు. కాలువ నిశ్శబ్దంగా పారుతోంది. ఆకాశంలో మబ్బుపట్టి వాతావరణం ప్రశాంతంగా వుంది. బాబు బండిలో కూర్చొని ఆకాశంలో ఎగిరే పక్షులను చూస్తూ కేరింతలు కొడుతున్నాడు. రోడ్డుకు అటుప్రక్కగా ఒక చెరువులో ఎర్రని తామరపువ్వులు గాలికి ఊగాయి ఉండుండి బాబు హడావుడిగా పెద్దకేక పెట్టాడు వాటినిచూపిస్తూ రాజు బాబుదగ్గరకు చేరి బుజ్జగింపులతో ఆ దృష్టి నుంచి మరల్చజూశాడు కాని బాబు ఆ పువ్వుకావాలని మారాంచేశాడు. చివరకు ఆ పువ్వు తీసుకురావటానికి చెరువుకేసి నడిచాడు వెళ్ళేముందు రాజు బాబును "బాబూ! బండి దిగకుసుమా!" అని హెచ్చరించాడు.

రాజు చెరువులో దిగి పువ్వును కోసి బండి దగ్గరకు వచ్చాడు. బండిలో బాబు లేక పోవడం చూసి కంగారుగా చుట్టూవెతికాడు రోడ్డుమీద జన సంచారం లేక నిశ్శబ్దంగావుంది. ప్రకృతిని చీకటి ఛాయలు అలుముకొంటున్నాయి. బాబు కనిపించకపోవడంతో రాజులో ఆత్రం పెరిగింది. కాలువకేసి చూశాడు కాలువలోని నీరు నిశ్శబ్దంగా, వడిగా పారుతోంది. నీటిలో నుడి గుండాలు తిరుగుతున్నాయి. నీటి ఉపరి భాగం మీద చిన్న చిన్న గుంటలుపడి గట్టుమీద నిలచిన రాజు నీడ నీటి మీద మసకగా కదిలి మాయమయింది. వణుకుతున్న కంఠంతో "బాబూ! బాబూ!" అని కేక పెట్టాడు. ఏమూలైనా వుంటే తన కేకకు జవాబు పలుకుతాడనే ఆశతో. కాని గాలిలో తేలిన అతని కేకకు సమాధానం రాలేదు. రాజుకు కాళ్ళూ చేతులు ఆడటం లేదు. ఏం చెయ్యాలో దిక్కుతోచక నిశ్చేష్టుడై నిలుచుండి పోయాడు.

(సశేషం)

(మిగతా వచ్చేవారంలో)

పండువెన్నెలలో పవిత్రప్రేమ చిహ్నం తాజ్‌మహల్

బ్రిటిష్ రాణి భారత దేశం సందర్శించే సందర్భంలో జనవరి 29 న అమె తాజ్ మహల్‌ను తిలకిస్తుంది. తమ ముత్తాత ఏడవ ఎడ్వర్డు నాటి సంప్రదాయాన్ని ఇప్పుడు అమె తిరిగి ఆచరిస్తున్న దన్నమాట

సంవత్సరం క్రితం రాణి గారిభర్త శ్రీ ఫిలిప్ (ఎడింబరో యువరాజు) ఈ సుందర భవనాన్ని చూచి ముగ్ధుడై పోయాడు. దాదాపు రెండు గంటల సేపు వెన్నెల కాంతులలో ఈ ప్రణయ స్మారక చిహ్నాన్ని ఏకాంతంగా, ప్రశాంతంగా తదేకంగా చూస్తూ ఉండిపోయాడు

అగ్రా యాత్రీకులకు వెన్నెల కాంతిలో "తాజ్" సందర్శనం మరపురాని అనుభవం. ఈ "అనుభవం" చిరకాలం మనసులో ఉండిపడే పదే అనంద డోలికలను ఊగించే భావ సంపద అయితే చరిత్రలో ఎక్కడా వెన్నెలలో తాజ్ మహలు సౌందర్యాన్ని గురించి వ్రాసిన ఛాయలులేవు. తాజ్‌మహలు నిర్మించిన షాజహాను కూడా తన కవితలో "స్వర్గంలోని దేవాంగనలు కనుకొలుకులతో దీని కడపను కడుగుతారు దీని గోడలు. ద్వారాలు మణిరత్న ఖచితాలై నిరంతరం కాంతిని ప్రసరిస్తాయి" అన్నప్పుడు కూడా వెన్నెల విషయం ఎక్కడా ప్రస్తావనకు వెచ్చినట్లు లేదు

మొగలు సామ్రాజ్య కాలంలో తాజ్‌మహలు పరిసరాలలో రాత్రి పూట ఎప్పుడూ సభలు, సమావేశాలు జరిగినటు లేదు వెన్నెలలో స్నానం చేసిన తాజ్‌మహల్ ప్రణయం రాజు రాణియులకు మాత్రమే పరిమితం అయివుండుంటుంది

1876లో వెల్సుయువరాజుగా ఏడవ ఎడ్వర్డు భారతదేశాన్ని సందర్శించిన సందర్భంలో ఆయన యాత్రా సాహిత్యంలో వెన్నెల రాత్రులలో తాజ్ మహల్ పర్యటనశాల విషయ ప్రస్తావన ఉన్నది. బహుశా ఇదే చరిత్రకు తొలి లిఖిత సాక్ష్యం.

ఆనాడు జనవరి 27 వేల్సు యువరాజు తాజ్‌మహల్ మీదపడి పరావర్తనం చెందుతున్న చంద మామ శీతలకిరణాల సోయగాలను తిలకిస్తున్నారు తదేకంగా తాజ్‌మహల్‌ను తిలకిస్తున్న యువరాజును చూడటానికి 7000ల మంది జనులు గుమిగూడారు.

"ఈ సమాధి డాబామీద ఎక్కి యువరాజు ద్వారం కప్పుమీదికి నడిచారు సర్వసౌందర్యాలు సమకూర్చుకొనిస్వర్గధామంనుండి చుక్కలమీద ఎక్కి ఒక విషాద సుందరి ప్రత్యక్షమయింది ఆమె ప్రత్యక్షానికి అన్ని కన్నులనూ మూసే మహత్తర శక్తి ఉన్నది

వెలుగు లీనుతున్న వేదిక మీద వాద్య బృందం స్వరాలు మేళవించింది పిల్లి తెమ్మరల అలలు "వెడ్డాయికారినో" మధుర గానాన్ని మోసుకొని ఓలలాడాయి.